

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 307 | పేజీలు - 08 | వెల - 05/- | మంగళవారం 03-11-2026

‘మురసు’

తుపానుపై అప్రమత్తంగా ఉండాలి: సీఎం



- బంగాళాఖాతంలో మురసు తుపాను
- ఈ రాత్రికి తీరం తాకుతుందని నివేదికలు
- పలు కోస్తా జిల్లాల్లో నేటిరాత్రి నుంచి భారీ వర్షాల హెచ్చరిక
- మరోసారి ఆర్టీజీఎస్ లో చంద్రబాబు సమీక్ష
- 45 వేల మంది సిబ్బందిని అప్రమత్తం చేసిన సీఎం
- బుడమేరు, ప్రకాశం బ్యారేజీకి భారీ వరద ప్రవాహం అంచనా
- ప్రాణ నష్టం నివారించడమే లక్ష్యమని అధికారులకు ఆదేశం

‘అర్నబ్’ తుపానుతో పోలిస్తే ‘మురసు’ తీవ్రత తక్కువే అయినా, అధికార యంత్రాంగం ఏమాత్రం అలసత్వం ప్రదర్శించవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ‘మురసు’ తుపాను సన్నద్ధతపై అమరావతిలోని రియల్ టైమ్ గవర్నెన్స్ను కేంద్రం (ఆర్టీజీ) నుంచి ఆయన సోమవారం మరోసారి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.



ఈ టెలికాన్ఫరెన్సులో రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన దాదాపు 45 వేల మంది క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. ‘మురసు’ తుపాను ప్రభావంతో సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని సీఎం తెలిపారు. ముఖ్యంగా పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ రోజు రాత్రి 12 గంటల నుంచి రేపు రాత్రి 12 గంటల వరకు కోస్తాంధ్రపై తుపాను ప్రభావం ఉంటుందని, రాష్ట్రంలోని 848 స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల పరిధిలో దీని ప్రభావం కనిపించవచ్చని అంచనా వేశారు.

మిగతా 2లో

హైదరాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో

మహా పాదయాత్ర

‘ఇండియా’ కూటమికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా మహా పాదయాత్ర

‘ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి’ నినాదంతో బీజేపీ ర్యాలీ

బషీర్‌బాగ్ నుంచి మొజాంజాహీ మార్కెట్ వరకు 1.5 కిలోమీటర్ల మేర పాదయాత్ర

పాదయాత్రకు ముందు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో అమిత్ షా ప్రత్యేక పూజలు

కాంగ్రెస్ తీరుపై సోషల్ మీడియా వేదికగా అమిత్ షా తీవ్ర విమర్శలు



కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం హైదరాబాద్‌లో మహా పాదయాత్ర చేపట్టారు. ‘ఇండియా’ కూటమి చేపట్టిన ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో బీజేపీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ పాదయాత్ర సాగింది. ‘ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి’ అనే నినాదంతో ఈ ర్యాలీని నిర్వహించారు.

మిగతాది 2లో

చైనా, రష్యాపై గూఢచర్యం చేస్తున్నాం..

చైనా, రష్యా అమెరికాపై నిఘా పెట్టాయన్న ట్రంప్

అమెరికా కూడా ఆ దేశాలపై గూఢచర్యం చేస్తున్నట్లు వెల్లడి

ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని వెల్లడి

ఇరాన్‌తో చర్చలకు ఎవరూ ముందుకు రావడం లేదని వ్యాఖ్య

యుద్ధం ముగిశాక చమురు ధరలు భారీగా తగ్గుతాయని అంచనా



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యంతర ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తూ చైనా, రష్యాపై కీలక వ్యాఖ్యలు చేశారు.

2

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం

● పులివెందులలో 70 బూత్‌లలో ఏజెంట్లను తరిమేశారని ఆరోపణ ● 4 బూత్‌లలో రీపోలింగ్ పెట్టడం కంటితుడుపు చర్య అని విమర్శ ● ఎన్నికల అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం



రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తొత్తుగా మారిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన

2

పంజాబ్‌లో ఆప్‌కు షాక్..

రాజీనామా చేసిన గంటల్లోనే బీజేపీలో చేరిన ముగ్గురు ఎమ్మెల్యేలు!



- పంజాబ్‌లో ఆప్‌కు ముగ్గురు ఎమ్మెల్యేల రాజీనామా
- రాజీనామా చేసిన గంటల్లోనే బీజేపీలో చేరిక
- 2027 ఎన్నికలకు ముందు ఆప్‌కు ఎదురుదెబ్బ

పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు మరో ఎదురుదెబ్బ తగిలింది. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీని వీడి బీజేపీలో చేరారు. సోమవారం ఉదయం ఆప్ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం కొన్ని గంటల్లోనే బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అంతకుముందు ఆదివారం పార్టీకి రాజీనామా చేసిన మరో ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా సోమవారం బీజేపీలో చేరారు.

మిగతాది 2లో

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..

29న భారీ బహిరంగ సభ

- కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బస్సు యాత్రకు సన్నాహాలు
- మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర
- రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ

2

హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు..

ఫేజ్-2కు రూ.150 కోట్లు

● మెట్రో ఫేజ్-2కు రూ.150 కోట్లు మంజూరు ● రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయింపు ● పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం ● ఫేజ్-2 అధ్యయనాలు, సర్వేలకు నిధుల వినియోగం ● శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో అనుసంధానం ప్రతిపాదన ● ఎయిర్‌పోర్టు నుంచి పాతబస్తీ వరకు.. మెట్రో రెండో దశకు ఊతం



హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశ (ఫేజ్-2) పనుల కోసం రూ.150 కోట్లు, ప్రభుత్వ రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయించింది.

మిగతాది 2లో

హెచ్-1బీ వీసా పొడిగింపు ఇకపై సులువు కాదు..

భారతీయ నిపుణులకు ఇబ్బందులు?

● హెచ్-1బీ, ఎల్-1 వీసాల పొడిగింపు నిబంధనల మార్పునకు ట్రంప్ సర్కార్ ప్రతిపాదన ● వీసా పొడిగింపు దరఖాస్తులను మళ్లీ మొదటి నుంచి పరిశీలించాలని నిర్ణయం ● ఈ మార్పుతో దాదాపు 80శాతం భారతీయ ఉద్యోగులపై ప్రభావం పడే అవకాశం ● మోసాలను అరికట్టేందుకే కొత్త విధానమని చెబుతున్న అమెరికా ● ప్రస్తుతం ప్రజాభిప్రాయ సేకరణ దశలో ఉన్న ఈ ప్రతిపాదన



అమెరికాలో పనిచేస్తున్న భారతీయ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపే కీలక ప్రతిపాదనను ట్రంప్ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. హెచ్-1బీ, ఎల్-1 వంటి నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల

2

నవంబర్ 11న ఉదయం 11:11 గంటలకు

పార్టీ పేరు ప్రకటన

ఏపీలో తమ పార్టీ మూడో ప్రత్యామ్నాయ పార్టీ అవుతుందన్న విజయసాయిరెడ్డి

11వ తేదీన పార్టీ ప్రకటనలో ఎవరినీ కించపరచాలనే ఉద్దేశం లేదని వ్యాఖ్య

అన్ని వర్గాలకు అధికారం కట్టబెట్టడమే తమ లక్ష్యమని



2

చైనా, రష్యాపై గూఢచర్యం చేస్తున్నాం..

ప్రచారాన్ని ముగిస్తూ చైనా, రష్యాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశాలు అమెరికాపై నిఘా పెట్టినట్లే తాము కూడా వాటిపై నిఘా పెడుతున్నామని చెప్పారు. పైగా, వాటి కంటే మెరుగ్గా గూఢచర్యం చేయగలమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో యుద్ధాన్ని సమర్థించుకున్నారు. ద్రవ్యోల్బణం తగ్గుతోందని, చమురు ధరలు కూడా దిగివస్తున్నాయని పేర్కొన్నారు. అమెరికాపై చైనా, రష్యా గూఢచర్యం చేస్తున్నాయన్న ఆందోళనలను ట్రంప్ తోసిపుచ్చారు. అయోవాలోని డుబుక్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. చైనా, రష్యా అమెరికాపై నిఘా పెడుతున్నాయని తనకు తెలుసని చెప్పారు. తాము కూడా ఆ దేశాలపై నిఘా ఉంచుతున్నామని, ఈ విషయంలో తమదే పైచేయి అని వ్యాఖ్యానించారు.

ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశానికి రాడార్లు, వైమానిక రక్షణ ఆయుధాలు లేవని అన్నారు. నాయకులు కూడా లేకుండా చేశామని వ్యాఖ్యానించారు. చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు కూడా ఎవరూ సిద్ధంగా లేరని చెప్పారు. యుద్ధాన్ని తాము ప్రారంభించలేదని, ముగింపు దశకు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు.

కాన్సస్‌లోని సలీనాలో జరిగిన మరో సభలో ట్రంప్ ఆర్థిక అంశాలపై మాట్లాడారు. గత మూడు నెలల్లో ద్రవ్యోల్బణం 1.7 శాతానికి తగ్గిందని తెలిపారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ నుంచి అధిక ధరల సమస్యను వారసత్వంగా పొందానని, తాను దానికి కారణం కాదని అన్నారు. ఇరాన్ అణ్వాయుధాన్ని సంపాదించకుండా అడ్డుకున్నామని పేర్కొన్నారు. బరాక్ ఒబామా, బైడెన్ హయాంలతో పోలిస్తే ప్రస్తుతం చమురు ధరలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. యుద్ధం ముగిసిన తర్వాత ధరలు భారీగా పడిపోతాయని అంచనా వేశారు. దేశ భద్రత, ప్రపంచ శాంతి కోసం ఇంధన ధరలు పెరగడం చిన్న మూల్యమేనని వ్యాఖ్యానించారు.

అమెరికాలో మంగళవారం మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ప్రతినిధుల సభ, సెనెట్‌లపై ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ డుబుక్‌లో రెండు గంటలకు పైగా ప్రసంగించారు. అనంతరం సలీనాకు వెళ్లి చివరి ప్రచార సభలో పాల్గొన్నారు.

హెచ్-1బీ వీసా పొడిగింపు ఇకపై సులువు కాదు..

ట్రంప్ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. హెచ్-1బీ, ఎల్-1 వంటి నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల పొడిగింపు ప్రక్రియను కఠినతరం చేసేలా కొత్త నిబంధనలను రూపొందించింది. దీనివల్ల ముఖ్యంగా భారతీయ టెకీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రస్తుతం అమెరికాలో 'డిఫరెన్స్ టు ప్రయర్ డిటర్మినేషన్స్' (గత ఆమోదాలను గౌరవించడం) అనే విధానం అమల్లో ఉంది. దీని ప్రకారం ఒక ఉద్యోగికి గతంలో వీసా మంజూరై, అవే పరిస్థితుల్లో (అదే కంపెనీ, అదే ఉద్యోగం) పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకుంటే, ఇమ్మిగ్రేషన్ అధికారులు సాధారణంగా ఆమోదం తెలుపుతారు. అయితే, ఈ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని అమెరికా హోంలాండ్ సెక్యూరిటీ విభాగం (డీహెచ్ఎస్) ప్రతిపాదించింది. ఈ కొత్త రూల్ అమల్లోకి వస్తే, ప్రతి వీసా పొడిగింపు దరఖాస్తును ఒక కొత్త పిటిషన్‌గా పరిగణించి, మొదటి నుంచి పూర్తిస్థాయిలో పరిశీలిస్తారు.

యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) గణాంకాల ప్రకారం.. 2024 ఆర్థిక సంవత్సరంలో వీసా పొడిగింపు పొందిన హెచ్-1బీ లబ్ధిదారులలో 79 శాతం మంది భారతీయులే ఉన్నారు. ఈ నేపథ్యంలో కొత్త నిబంధనల ప్రభావం అత్యధికంగా వారిపైనే పడనుంది. ఈ మార్పు వల్ల ఏటా దాదాపు 2,08,000 పిటిషన్లపై ప్రభావం పడుతుందని, అదనంగా 6,000 దరఖాస్తులకు 'రిక్వెస్ట్ ఫర్ ఎవిడెన్స్' (ఆర్ఎఫ్ఈ) జారీ కావొచ్చని డీహెచ్ఎస్ అంచనా వేసింది. దీనివల్ల వీసా ప్రాసెసింగ్ సమయం సగటున 64 రోజులు ఆలస్యం అవుతుంది.

హెచ్-1బీ వీసాల విషయంలో మోసాలు, నిబంధనల ఉల్లంఘనలు పెరిగాయని, వాటిని అరికట్టేందుకే ఈ మార్పులు తెస్తున్నామని డీహెచ్ఎస్ వాదిస్తోంది. పాత విధానం వల్ల దరఖాస్తుదారుడికి బదులుగా, తిరస్కరించడానికి గల కారణాలను నిరూపించుకోవాల్సిన భారం ఇమ్మిగ్రేషన్ అధికారిపై పడుతోందని పేర్కొంది. అయితే, ఈ మార్పు వల్ల ఉద్యోగులు, కంపెనీలు తమ భవిష్యత్ ప్రణాళికల విషయంలో అనిశ్చితికి గురవుతారని కూడా అంగీకరించింది. ఈ ప్రతిపాదనపై ప్రజాభిప్రాయ సేకరణకు నవంబర్ 13 వరకు గడువు విధించారు. ప్రజలు తమ అభిప్రాయాలను తీవస్త్రబశ్రీఖ్‌అశీఅం.స్త్రశీఱ వెబ్‌సైట్ ద్వారా తెలియజేయవచ్చు. తుది నిబంధన అమల్లోకి వచ్చేవరకు ప్రస్తుత విధానమే కొనసాగుతుంది. ఈ 'డిఫరెన్స్' పాలసీని గతంలో 2017లో ట్రంప్ ప్రభుత్వం రద్దు చేయగా, 2021లో బైడెన్ ప్రభుత్వం తిరిగి ప్రవేశపెట్టింది. ఇప్పుడు మళ్లీ దానిని రద్దు చేసేందుకు రంగం సిద్ధమవుతోంది.

హైదరాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర

'ఇండియా' కూటమి చేపట్టిన ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో బీజేపీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ పాదయాత్ర సాగింది. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' అనే నినాదంతో ఈ ర్యాలీని నిర్వహించారు. నగరంలోని బషీర్‌బాగ్‌లో ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఈ పాదయాత్ర ప్రారంభమైంది. జాతీయ జెండా చేతబూని అమిత్ షా ముందుకు సాగగా, ఆయనతో పాటు కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. సుమారు 1.5 కిలోమీటర్ల మేర సాగే ఈ పాదయాత్ర మొజాంజాహీ మార్కెట్ వద్ద ముగియనుంది. అక్కడ జరిగే కార్నర్ మీటింగ్‌లో అమిత్ షా ప్రసంగించనున్నారు. ఢిల్లీలో ఆదివారం 'ఇండియా' కూటమి నిర్వహించిన ర్యాలీలో బీజేపీపై చేసిన విమర్శలకు ఆయన ఇక్కడ దీటైన సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.

పాదయాత్రకు ముందు, కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని అమిత్ షా సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. "వరుస ఓటములతో కుంగిపోయిన కాంగ్రెస్, ఇప్పుడు అరాచక చర్యలతో ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి అయినా సరే అధికారాన్ని దక్కించుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్ కుట్రపూరిత ప్రయత్నాల నుంచి మన ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఈ మహా పాదయాత్రలో పాల్గొంటున్నాను" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. నగర పర్యటనలో భాగంగా, తొలుత అమిత్ షా చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఇతర బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర నేపథ్యంలో బషీర్‌బాగ్, నాంపల్లి, అబిడ్స్, కోఠి, అఫ్జల్‌గంజ్ సహా పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించి, వాహనాలను దారి మళ్లించారు.

'మురసు' తుపానుపై అప్రమత్తంగా ఉండాలి: సీఎం



సీఎం తెలిపారు. ముఖ్యంగా పల్నాడు, ప్రకాశం, హెచ్చరికలను ప్రజలకు జారీ చేయాలని సూచించారు. తుపాను కారణంగా నాగార్జునసాగర్, పులిచింతల, బుడమేరు క్యాచ్‌మెంట్ ఏరియాలకు వరద ప్రవాహాలు వస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా బుడమేరుకు మంగళవారం నాటికి 30 వేల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని, దీనిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని జలవనరుల శాఖను ఆదేశించారు. అదేవిధంగా, మార్కాపురం, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ రోజు రాత్రి 12 గంటల నుంచి రేపు రాత్రి 12 గంటల వరకు కోస్తాంధ్రపై తుపాను ప్రభావం ఉంటుందని, రాష్ట్రంలోని 848 స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల పరిధిలో దీని ప్రభావం కనిపించవచ్చని అంచనా వేశారు. ప్రతి గంటకూ రియల్ టైమ్ లో తుపాను

నవంబర్ 4వ తేదీ నాటికి కృష్ణా నదిపై ఉన్న ప్రకాశం బ్యారేజీకి 2.75 లక్షల క్యూసెక్కుల మేర వరద రావొచ్చని, ఆ తర్వాత తగ్గుముఖం పడుతుందని అంచనా వేశారు. గుండ్లకమ్మకు కూడా వరద ప్రవాహం ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

భారీ గాలులకు విద్యుత్ స్తంభాలు నేలకూలే అవకాశం ఉన్నందున, పునరుద్ధరణ పనుల కోసం 5 వేల మంది సిబ్బందిని సిద్ధం చేశామని సీఎం తెలిపారు. గుంటూరు, నెల్లూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థకు అంతరాయం కలగవచ్చని, సరఫరాలో సమస్య తలెత్తిన వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 14,760 చిన్న నీటిపారుదల చెరువులకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆక్వా, హార్టీకల్చర్ రంగాలపై ప్రభావం ఉంటుందని అప్రమత్తం చేశారు. గతంలో అర్నబ్ తుపాను సమయంలో ముందస్తు జాగ్రత్తలతో నష్టాన్ని చాలావరకు తగ్గించగలిగామని గుర్తుచేశారు. ఈసారి కూడా ప్రాణ నష్టం జరగకుండా, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గిస్తే ప్రజల్లో ప్రభుత్వ పట్ల భరోసా పెరుగుతుందని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, తుపాను షెల్టర్లకు తరలించాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చిన్నపాటి నిర్లక్ష్యం కూడా చూపరాదని, తుపాను తీరం దాటేంత వరకు పూర్తి సన్నద్ధంగా ఉండాలని గట్టిగా ఆదేశించారు.

హైదరాబాద్‌లో అమిత్ షాను కలిసిన చిరంజీవి, రామ్ చరణ్



కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సోమవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. బీజేపీ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన అమిత్ షాను, బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో వారు కలిశారు. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న ఓ తీవ్రమైన సమస్యను చిరంజీవి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినీ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఏఐ టెక్నాలజీని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. డీప్‌ఫేక్, మార్ఫింగ్ ద్వారా అసభ్యకరమైన, అభ్యంతరకరమైన కంటెంట్‌ను సృష్టిస్తున్నారని, దీనివల్ల కళాకారులు, ముఖ్యంగా నటీమణులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని వివరించారు. టాలీవుడ్‌తో పాటు యావత్ భారత సినీ పరిశ్రమ తరఫున ఈ సమస్యపై కఠినమైన చట్టాలు తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. చిరంజీవి చెప్పిన విషయాలను అమిత్ షా సావధానంగా విన్నారు. ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ఆయన, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. టెక్నాలజీని దుర్వినియోగం చేసి కళాకారులు, మహిళల గౌరవానికి భంగం కలిగించే వారిపై కఠినమైన మార్గదర్శకాలు, శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ విషయంపై పూర్తి వివరాలతో లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించాలని చిరంజీవికి అమిత్ షా సూచించారు. దీనికి సంబంధించిన సమన్వయ బాధ్యతలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి అప్పగించారు. హోంమంత్రి సానుకూలంగా స్పందించడంపై చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకునే చర్యలతో చిత్ర పరిశ్రమకు త్వరలోనే ఊరట లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ భేటీలో చిరంజీవి అమిత్ షాను శాలువాతో సత్కరించి, మెమెంటోను బహూకరించారు.

పంజాబ్‌లో ఆప్‌కు షాక్..

(మొదటి పేజీ తరువాయి)

అమృత్‌సర్ నార్త్ ఎమ్మెల్యే కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్‌తో పాటు పటియాలా జిల్లాలోని సమనా ఎమ్మెల్యే చేతన్ సింగ్ జౌరమజ్రా, సనౌర్ ఎమ్మెల్యే హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా బీజేపీలో చేరిన వారిలో ఉన్నారు. దీంతో పంజాబ్‌లో ఆప్ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. 2027 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఆప్ ఇటీవల 40 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో సమనా, సనౌర్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. అయితే ఆ రెండు నియోజకవర్గాలకు పార్టీ కొత్త ఇన్‌ఛార్జ్‌లను నియమించడంతో తమకు మళ్లీ టికెట్లు దక్కకపోవచ్చని భావించిన జౌరమజ్రా, పఠాన్‌మజ్రా పార్టీని వీడినట్లు వార్తలు వచ్చాయి. పార్టీని వీడిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఆప్ నాయకత్వంపై విమర్శలు చేశారు. ఢిల్లీ నాయకత్వం పంజాబ్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల సమస్య, అప్పుల భారం, శాంతిభద్రతల పరిస్థితిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మరోవైపు, పార్టీ నుంచి వెళ్లిపోయిన లేదా సస్పెండ్ అయిన నేతలను బీజేపీ చేర్చుకుంటోందని పంజాబ్ ఆప్ అధ్యక్షుడు అమన్ అరోరా విమర్శించారు.

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

నవంబర్ 11న ఉదయం 11:11 గంటలకు

పార్టీ పేరు ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీలో తాను తీవ్రమైన మనోవేదనకు గురైనట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శ్రేయస్సు, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయ పార్టీ అవతరించబోతోందని ఆయన ప్రకటించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈనెల 11వ తేదీన కొత్త పార్టీ పేరును వెల్లడిస్తానని స్పష్టం చేశారు. టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు ఓవీ రమణ తన పార్టీలో చేరడం సంతోషంగా ఉందని విజయసాయి రెడ్డి తెలిపారు. తన కొత్త పార్టీలో ఓవీ రమణ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారని విజయసాయిరెడ్డి వెల్లడించారు. తామిద్దరం గతంలో టీటీడీ బోర్డులో కలిసి పనిచేశామని, ఆ అనుభవంతో పార్టీని ముందుకు తీసుకెళతామని అన్నారు. కాగా, ఓవీ రమణ టీడీపీకి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. తాను విజయసాయి పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే, రమణను విజయసాయి తన పార్టీలోకి స్వాగతించారు. ఇక, నవంబర్ 11వ తేదీ, 11 గంటల 11 నిమిషాలకు పార్టీని ప్రకటించడంపై వస్తున్న ట్రోల్స్‌పైనా విజయసాయి స్పందించారు. "పండితులు సూచించిన ముహూర్త బలం ప్రకారమే ఆ సమయాన్ని ఎంచుకున్నాం. ఎవరినీ కించపరచాలనే ఉద్దేశం లేదు. ఎవరో భుజాలు తడుముకుంటే నేను ఏమీ చేయలేను" అని ఆయన వివరణ ఇచ్చారు. తాను మెంటార్‌గా ఉంటూ అన్ని వర్గాల వారికి అధికారం కట్టబెట్టేలా పనిచేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో ఏపీలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదుగుతామని విజయసాయి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత అన్ని జిల్లాల నుంచి చేరికలు ఉంటాయని తెలిపారు.

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణమని ఆయన మండిపడ్డారు. పులివెందులలో 80 పోలింగ్ బూత్‌లకు గాను 70 చోట్ల తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ గూండాలు అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. పోలీసుల సహకారంతోనే బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారు దాడులకు పాల్పడి, తమ ఏజెంట్లను బూత్‌ల నుంచి బయటకు లాగేశారని తెలిపారు. ఓటర్ల స్లిప్పులు లాక్కొని, బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్, సైక్లింగ్‌కు పాల్పడ్డారని, వీటికి స్పష్టమైన వీడియో ఆధారాలున్నాయని పేర్కొన్నారు.అయితే, 70 బూత్‌లలో అక్రమాలు జరిగితే, కేవలం 4 బూత్‌లలో మాత్రమే రీపోలింగ్‌కు ఆదేశించడం దారుణమని జగన్ అన్నారు. ఇది ప్రజలను మభ్యపెట్టే కంటితుడుపు చర్య కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వాటిని స్వేచ్ఛాయుత ఎన్నికలు అంటారా? అంటూ ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరహా ఘటనలు కేవలం పులివెందులకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా జరిగాయని జగన్ తెలిపారు. కడప, తిరుపతి, కర్నూలు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం కార్పొరేషన్లతో పాటు మాచర్ల, కుప్పం, పుత్తూరు, నంద్యాల వంటి అనేక మున్సిపాలిటీల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని... గెలుపు ఆలస్యమైనా అంతిమంగా న్యాయం, ధర్మమే గెలుస్తాయని ఆయన పునరుద్ఘాటించారు.

హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు..

ఫేజ్-2కు రూ.150 కోట్లు

నగరంలో పెరుగుతున్న జనాభా, ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను శివారు ప్రాంతాలకు విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తాజా నిధులతో ఫేజ్-2కు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, ప్రాథమిక పనులు, ప్రతిపాదిత కారిడార్ల సర్వేలు వేగవంతం కానున్నాయి. రెండో దశలో శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్ పరిధిలోని రాయదుర్గం-కోకాపేట, పాతబస్తీ పరిధిలోని ఎంజీబీఎస్-చంద్రాయణగుట్టతో పాటు ఇతర శివారు ప్రాంతాలను కలిపే కారిడార్లను ప్రతిపాదించారు. మరోవైపు ప్రభుత్వ రుణాల పద్దు కింద కేటాయించిన రూ.125 కోట్లతో మెట్రో ప్రాజెక్టు నిర్వహణ, ఆర్థిక బకాయిలకు సంబంధించిన అవసరాలను సమతుల్యం చేయాలని భావిస్తున్నారు. ఈ నిధుల కేటాయింపుతో ఫేజ్-2 పనులకు సంబంధించిన తదుపరి చర్యలు ముందుకు సాగనున్నాయి.



గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం,,,,,

ఎంపీటీసీ అభ్యర్థి కురవ కోటేశ్వరమ్మ ఎన్నికల ప్రచారం,,,,,

నందవరం, పల్లె వెలుగు నవంబర్ 02 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం



మండలంలో ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ అభ్యర్థి కురవ కోటేశ్వరమ్మ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇబ్రహీంపురం, నది కైరవాడీ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి ఓటర్లను కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆమె ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఎంపీటీసీగా తనను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోటేశ్వరమ్మ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీలర్ రాముడు, ప్రకాష్ రెడ్డి శివారెడ్డి శినప్ప,శంకరప్ప, గోవిందు, నరసింహులు చిన్న భీమన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడాలి



మహానంది, పల్లె వెలుగు విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని చలమ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాగభూషణం సూచించారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో పర్యావరణ సుస్థిర జీవనశైలిపై ప్రజలు, రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. రేంజర్ మాట్లాడుతూ.. వన్యప్రాణులు, అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నాగేశ్వరరావు, ఎఫ్ఎస్ఓలు విజయవర్ధన్, మద్దిలేటి స్వామి, అటవీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పోలింగ్ ఏజెంట్లపై కేసులు ఉండకూడదు

మహానంది, పల్లె వెలుగు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్లుగా కూర్చునే



వ్యక్తులపై ఎటువంటి కేసులు ఉండకూడదని రిటర్నింగ్ అధికారి ఎస్. అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని పొదుపు భవనంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో 38 పోలింగ్ బూతులు ఉన్నట్లు తెలిపారు. పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ ఏజెంట్లుగా కూర్చునే వ్యక్తులు అదే వార్డు, అదే మండలంలో ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఏజెంట్ మారినప్పుడు రద్దు నియామక పత్రాలు, సంబంధిత అధికారులకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలో అభ్యర్థి ఒక పోలింగ్ ఏజెంట్,ఒక సహాయ ఏజెంటు మాత్రమే నియమించడానికి అనుమతి ఉందని, ఆ ఏజెంట్ కు మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌల, ఎంఈఓ రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాప్ కేసు నమోదు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన ఎస్.రంగయ్య(65) అనే వృద్ధుడిని గుర్తుతెలియని వ్యక్తులు తీసుకువెళ్లడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.శివాంజల్ తెలిపారు. ఆదివారం గాజులపల్లె గ్రామంలో ఉన్న రంగయ్యను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకొని పోయినట్లు భార్య పెద్ద పుల్లమ్మ ఫిర్యాదు చేశారన్నారు. భార్య ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి



మహానంది, పల్లె వెలుగు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో ఎంపీటీసీ,జడ్పిటిసి అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజల ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

● మండలంలో 400 వ్యక్తులపై బైండోవర్ ● ఓటు రాజ్యాంగం మనకి ఇచ్చిన హక్కు ● ఎన్నికల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ● ఎస్సై ఎల్. శివాజంల్

మహానంది, పల్లె వెలుగు గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని మహానంది ఎస్ ఐ ఎల్. శివాంజల్ పేర్కొన్నారు. సోమవారం మహానంది పోలీస్టేషన్లో ఆయన మాట్లాడారు.. ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి వినియోగించుకోవాలని, రాజ్యాంగం మనకు ఇచ్చిన మొదటి హక్కు అన్నారు. ముఖ్యంగా యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభోవాలకి, ఉద్రుక్తాలకి లోనై దాడులు, దిగితే కేసులు నమోదు అవుతాయన్నారు. ఒక్కసారి కేసు నమోదు అయితే ఏ ప్రభుత్వ ఉద్యోగాలు రావని, భవిష్యత్తు



అంధకారం అవుతుందన్నారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ పార్టీ నాయకులు అధికారులకు సహకరించాలని కోరారు. భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. పోలింగ్ బూతులలో గుర్తుతెలియని వ్యక్తులు వస్తే వెంటనే మాకు సమాచారం అందించాలన్నారు. మహానంది మండలంలో ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా తమ శాఖ పనిచేస్తోందన్నారు. మండలంలో ఇప్పటివరకు 400 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని

దీపావళి వేడుకలు ప్రశాంతంగా,

సురక్షితంగా జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలి.

● అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ● నవంబర్ 8న దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచా విక్రయ కేంద్రాలపై ప్రత్యేక నిఘా. ● జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.దీపావళి పండుగను జిల్లాలో ప్రశాంతంగా, సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన వర్చువల్ సమన్వయ సమావేశంలో వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక బాణసంచా విక్రయ కేంద్రాలకు నిబంధనల ప్రకారం మాత్రమే లైసెన్సులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అమ్మకాలు ప్రారంభించే ముందే అన్ని విక్రయ కేంద్రాలను సంయుక్తంగా తనిఖీ చేసి, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, లైసెన్స్ నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చూడాలన్నారు. అనధికారిక విక్రయాలు, నిల్వలపై కఠిన చర్యలు తీసుకోవాలని జేసీ స్పష్టం చేశారు. రద్దీ ప్రాంతాలు, మార్కెట్లు, సున్నితమైన ప్రదేశాల్లో తగిన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర గస్తీ నిర్వహించాలి. అక్రమ బాణసంచా విక్రయాలు, నిల్వలు, ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలు



వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీసు అధికారులను సూచించారు.
అగ్నిమాపక శాఖ ముందస్తుగా విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి, అగ్ని ప్రమాద నివారణ ఏర్పాట్లను ధృవీకరించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో అగ్నిమాపక వాహనాలు, పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని జేసీ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్ అధికారులు మార్కెట్ ప్రాంతాలు, ప్రజా ప్రదేశాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలన్నారు. బాణసంచా వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక అందించేందుకు వైద్యులు, సిబ్బంది, మందులు, కాలిన గాయాల చికిత్సకు అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవడంతో పాటు అంబులెన్సులు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల్లో బాణసంచా వినియోగంపై భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని, ప్రమాదకరమైన పద్ధతులకు దూరంగా ఉండాలని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.
రెవెన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన చోటుచేసుకున్నా, ఏర్పాట్లలో లోపాలు గుర్తించినా వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, చేపట్టిన చర్యలపై నివేదిక సమర్పించాలని జేసీ సూచించారు.

గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో

ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకూడదు.

● బ్యాలెట్ బాక్సుల తరలింపు, వాహనాల పార్కింగ్‌కు పక్కా ప్రణాళిక. ● ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ లేదా సీసీటీవీ నిఘా ఉండాలి. ● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, గ్రామీణ ఎన్నికల్లో ఎలాంటి చిన్నపాటి లోపాలకు కూడా తావులేకుండా ఎంపీడీవోలు, రిటర్నింగ్ అధికారులు (ఆర్ ఓ లు), జోనల్ అధికారులు ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుంచి గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధతపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు


పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి సౌకర్యవంతమైన ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తాగునీరు, రన్నింగ్ వాటర్‌తో కూడిన పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులో ఉండాలని, పోలింగ్ కోసం ఎంపిక చేసే గదులు శుభ్రంగా, సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది, మైక్రో



అబ్జర్వర్లు, వెబ్‌కాస్టింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి సమయానికి నాణ్యమైన అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం అందించాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే సిబ్బందికి రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతి కల్పించడంతో పాటు, విధుల ధ్రువీకరణ పత్రాలు, గౌరవ వేతనాల చెల్లింపులో జాప్యం లేకుండా చూడాలని సూచించారు.
ఓటింగ్ ప్రక్రియలో అప్రమత్తత
ఓటర్లు ఓటరు స్లిప్‌తో పాటు ప్రభుత్వం గుర్తించిన ఫొటో గుర్తింపు కార్డును తీసుకువచ్చేలా ముందస్తు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓటింగ్‌కు ఉపయోగించే స్వస్తిక్ మార్క్ స్టాంపుల నాణ్యతను ముందుగానే తనిఖీ చేయాలని, స్టాంప్ ప్యాడ్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం కారణంగా పోలింగ్‌కు అంతరాయం కలగకుండా ప్రిసైడింగ్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను సురక్షితంగా రిసెప్షన్ కేంద్రాలకు తరలించేలా రవాణా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఏపీఎస్ఆర్టీసీ, రవాణా శాఖలతో జెడ్పీ సీఈఓ సమన్వయం చేసుకోవాలని, బస్సులు, ఇతర వాహనాల రూట్లు, పార్కింగ్ ప్రాంతాలను ముందుగానే నిర్ధారించాలన్నారు. బ్యాలెట్ బాక్సులతో కూడిన వాహనాలు రహదారులపై ఎక్కువసేపు నిలిచిపోకుండా పోలీసు, జోనల్ అధికారుల సమన్వయంతో సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని స్పష్టం చేశారు.
వెబ్‌కాస్టింగ్, సీసీటీవీతో నిరంతర పర్యవేక్షణ
సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ లేదా వెబ్‌కాస్టింగ్ సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా సుమారు 400 పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, మిగిలిన 800కు పైగా కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, పోలింగ్ సమయంలో ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో క్షేత్రస్థాయి అధికారులకు జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని, ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

రేపే ఓట్ల లెక్కింపు..తేలనున్న అభ్యర్థుల భవితవ్యం.

52 వార్డుల ఫలితాలపై నెలకొన్న ఉత్కంఠ.
కౌంటింగ్‌కు సర్వం సిద్ధం చేసిన అధికారులు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపల్ ఎన్నికల సమరం ముగియడంతో ఇప్పుడు అందరి చూపు ఓట్ల లెక్కింపుపైనే పడింది.రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 52 వార్డులకు పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం రేపు తేలనుంది.ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో గెలుపుపై ధీమా కనిపిస్తుండగా,ఫలితాల కోసం రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

నవంబర్ 3వ తేదీ ఉదయం 8 గంటలకు ఈఎస్‌సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికార యంత్రాంగం సిద్ధమైంది.52 వార్డుల్లో పోటీ చేసిన వార్డు సభ్యుల అభ్యర్థులతో పాటు చైర్‌పర్సన్ అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని ఈ కౌంటింగ్ నిర్ణయించనుంది.

పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ప్రజాతీర్పు ఎవరికి అనుకూలంగా మారుతుందన్నది ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. నవంబర్ 1న జరిగిన పోలింగ్‌లో నంద్యాల మున్సిపాలిటీలో 62.49 శాతం ఓటింగ్ నమోదైనట్లు నివేదికలు వెల్లడించాయి. దీంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల్లో గెలుపోటములపై ఉత్కంఠ నెలకొంది.

మరోవైపు ఎన్నికల ప్రచారంలో హోరాహోరీగా తలపడిన అభ్యర్థులకు రేపటి కౌంటింగ్ అసలైన పరీక్షగా మారనుంది.నంద్యాల ప్రజలు ఎవరికి పట్టం కట్టారు..?? ఎవరికి షాక్ ఇవ్వనున్నారు..?? ఏ పార్టీకి ఆధిక్యం దక్కనుంది..?? చైర్‌పర్సన్ పీఠాన్ని ఎవరు దక్కించుకోనున్నారు..?? అన్న ప్రశ్నలు నంద్యాల రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి.


అభ్యర్థులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింట్ ఉ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కౌంటింగ్ కార్యక్రమానికి హాజరుకావాలని మున్సిపల్ కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా,ప్రశాంతంగా జరిగేలా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రేపు ఉదయం 8 గంటలకు మొదలయ్యే ఓట్ల లెక్కింపు మధ్యాహ్నానికల్లా నంద్యాల రాజకీయ ముఖచిత్రాన్ని మార్చనుందా..??అధికార పక్షానికి ప్రజలు అండగా నిలిచారా..?? ప్రతిపక్షానికి అవకాశం ఇచ్చారా..?? అన్నది తేలిపోనుంది.

మొత్తానికి రేపటి తీర్పుతో ఎవరి రాజకీయ భవిష్యత్తు ప్రకాశిస్తుందో, ఎవరి ఆశలు ఆవిరవుతాయో వేచి చూడాల్సిందే.

ఈ ఒక్కసారి చూడబ్బా!

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 2: పడుతున్నారు. ఎన్నికల ప్రచార పర్వానికి



మిమ్మల్నే నమ్ముకున్నాను .. ఈ ఒక్కసారి నాపై కనికరం చూపండి. మీరే నన్ను గట్టెక్కించాలి అంటూ స్థానిక సంస్థల ఎన్నికలలో వివిధ పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఓటర్ మహాశయులను ప్రసన్నం చేసుకోవడానికి నాయకులు నానా తంటాలు

మంగళవారం తెరపడ నున్నడంతో అభ్యర్థులు తమ ప్రచారానికి జోరు పెంచారు. సభలు సమావేశాలు నిర్వహించేందుకు సమయం లేకపోవడంతో, ప్రత్యేకంగా ఇంటింటా ప్రచారం పైనే అభ్యర్థులు దృష్టిపెట్టారు. ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వ్యక్తులు, గ్రామస్థాయిలో ఉన్న నాయకులపైనే ఆధారపడ్డారు. వారి అండదండలతోనే గ్రామాలలో ప్రచారంలో పడి మునిగి తేలుతున్నారు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులకు ఖర్చులు తడిసి మోపిడౌతుఉండటంతో, వారి జేబులకు చిల్లులు పడే పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. పౌరుషాలకు పంతాలకు పోయి అభ్యర్థులు డబ్బును భారీగా ఖర్చు పెట్టేందుకు వెనుకాడటం లేదు. ప్రజలకు ఉదయమే టిఫిన్లు ఏర్పాటు చేసి వారి మద్దతును కూడగట్టుకునే ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక సాయంత్రం అయితే చాలు మందుబాబుల గొంతులు కూడా తడుపుతున్నారు. మందుబాబుల తాకిడికి చాలా లేక కొందరు అభ్యర్థులు మొహం చాటేసుకుంటున్నారు. ఎందుకొచ్చిన గొడవ! రెండు ఇస్తే పోలా! అంటూ మందు బాబులను బుజ్జగించుకునే పరిస్థితులు కూడా నెలకొంటూ ఉన్నాయి. గొంతులు తడుపుకోని వ్యక్తులు కొందరు నాయకుల వద్ద మద్యం సీసాలు తెచ్చుకొని ఇతరులకు అమ్ముకొని సొమ్ము చేసుకుని పరిస్థితులు కూడా అక్కడక్కడ నెలకొంటూ ఉన్నాయి. ఏం చేస్తాం! ఎన్నికలలో దిగాక ఇటువంటివన్నీ తప్పదన్నట్టుగా కొందరు అభ్యర్థులు పెదవి విరుస్తున్నారు.

రాప్తాడు ఘటన నిందితుడికి కఠిన శిక్ష విధించాలి.

అమాయక బాలికపై దాడి అమానుషం.. బాధితురాలికి న్యాయం చేయాలి.
ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ. నూర్ అహ్మద్.

ఆదోని (పల్లె వెలుగు): అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిపై రంపంతో దాడి చేసిన ఘటన అత్యంత అమానుషమని ఆదోని జిల్లా సమితి (ఏ జెడ్ ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ. నూర్ అహ్మద్ తీవ్రంగా ఖండించారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యనభ్యసించాల్సిన బాలికపై ఇలాంటి దాడికి పాల్పడటం మానవత్వానికే మచ్చ అని పేర్కొన్నారు. బాధిత బాలిక అనుభవించిన బాధను తలుచుకుంటే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. బాధిత బాలికకు మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, నిందితుడిపై చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలకు పాల్పడేవారికి చట్టం పట్ల భయం కలిగేలా వ్యవహరించాలని పేర్కొన్నారు. బాధిత బాలికకు న్యాయం జరగడం, ఆమె భవిష్యత్తుకు భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఎ. నూర్ అహ్మద్ స్పష్టం చేశారు.



నెరవాడలో టీడీపీ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం



పాణ్యం నవంబర్ 2 పల్లె వెలుగు : మండలంలోని నెరవాడ గ్రామంలో జడ్పీటీసీ అభ్యర్థి నంద్యాల రవికుమార్, ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీ కాంతారావుతో కలిసి విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామ నాయకులు అమరసింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమకు మద్దతు తెలపాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలోని పలు వీధుల్లో ప్రచారం నిర్వహిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవంబర్ 6వ తేదీ న నంద్యాల జిల్లాస్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ నిర్వహణలో ఈనెల 6వ తేదీన నంద్యాల హనీఫ్ నగర్ లో ఉన్న రోటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు జిల్లా స్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నామని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి, టోర్నమెంట్ కోఆర్డినేటర్ రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలు 12 వివిధ వయసు విభాగాల్లో వేరువేరుగా జరుగుతాయని తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ఒక్కొక్క క్యాటగిరి లో 10 ప్రైజ్ ల చొప్పున మొత్తం 120 ప్రైజ్ లను ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఆసక్తి ఉన్న చెస్ క్రీడాకారులు ఏపీ చెస్ వెబ్సైట్ ద్వారా ఈనెల 4 వ తేదీ సాయంత్రం లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9010451585 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

మురసు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి.

● జిల్లా ప్రగతి ర్యాంకింగ్‌లో నంద్యాలను అగ్రస్థానంలో నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలి. ● కీలక పనితీరు సూచికలు, ప్రజాభిప్రాయం, ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరుపై ప్రత్యేక దృష్టి. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో మురసు తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. ముఖ్యంగా మార్కాపూర్, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సరిహద్దు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రాణనష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుంచి తుపాను సంసిద్ధత, ఉద్యోగుల పనితీరు, ప్రజాభిప్రాయం, ఏపీ ఎఫ్‌ఆర్‌ఎస్, ఈ-ఆఫీస్, ఐ-గాట్ కర్మయోగి, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ అన్ని శాఖల జిల్లా అధికారులు



పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశమున్న సరిహద్దు ప్రాంతాల్లో అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. దోర్నాల వైపు నుంచి ఆత్మకూరు నియోజకవర్గం, గిద్దలూరు వైపు నుంచి నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

వర్షపు నీటిని ఒడిసిపట్టి జలవనరులను పెంపొందించాలి:

జిల్లాలో కురిసే ప్రతి వర్షపు చుక్కను సద్వినియోగం చేసుకునేలా డ్రైనేజీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వర్షపు నీటిని మైనర్ ఇరిగేషన్ చెరువులు, మీడియం రిజర్వాయర్లకు మళ్లించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం భూగర్భ జలమట్టం సగటున 9.56 మీటర్లకు పడిపోయిన నేపథ్యంలో, తుపాను వర్షాలను భూగర్భ జలాల పెంపునకు ఉపయోగించుకోవాలన్నారు.

రైతులకు తక్షణమే పంటల రక్షణ సలహాలు

జిల్లాలో 40 వేల హెక్టార్లలో రబీ పంటలు సాగులో ఉండగా, మరో 35 వేల హెక్టార్లలో ఖరీఫ్ వరి కోతకు సిద్ధంగా ఉందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో పంటలకు నష్టం వాటిల్లకుండా ఆర్ఎస్కే సిబ్బంది ద్వారా రైతులకు తక్షణమే పంటల వారీగా సూచనలు, సలహాలు అందించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖలను ఆదేశించారు.

ఘాట్ రోడ్లలో ముందస్తు ట్రాఫిక్ నియంత్రణ

శ్రీశైలం, గిద్దలూరు ఘాట్ రోడ్లలో భారీ వర్షాల కారణంగా ప్రమాదాలు జరగకుండా ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేయాలన్నారు. రహదారులపై చెట్లు కూలిన వెంటనే తొలగించేందుకు జేసీబీలు, పవర్ సాలు, ప్రత్యేక సిబ్బందిని జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

మట్టి ఇళ్లలో నివసించే కుటుంబాలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని, గర్భిణులను ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. మానవ, పశు ప్రాణనష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, విపత్తు నిర్వహణ ప్రణాళికలోని అత్యవసర ఫోన్ నంబర్లు, ఈతగాళ్లు, జేసీబీల లభ్యత వివరాలను నిరంతరం నవీకరించాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

జిల్లా ర్యాంకింగ్‌లో అగ్రస్థానమే లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 మార్కుల నూతన జిల్లా గ్రేడింగ్ విధానంలో నంద్యాల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అన్ని శాఖలు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందులో కీలక పనితీరు సూచికలకు (కె.పి.ఎల్.ఎస్) 40 మార్కులు, ప్రజాభిప్రాయానికి 20 మార్కులు, ఏపీ ఎఫ్‌ఆర్‌ఎస్‌కు 10 మార్కులు, ఈ-ఆఫీస్ నిర్వహణకు 10 మార్కులు, ఐ-గాట్ ద్వారా సామర్థ్య పెంపుదలకు 20 మార్కులు కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, మైనింగ్, సంబంధించిన 32 ఆర్థిక పనితీరు సూచికలపై ప్రత్యేక దృష్టి సారించాలని, క్షేత్రస్థాయి వాస్తవ ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను పరిశీలన అనంతరమే పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తప్పుడు, అసంపూర్ణ సమాచారాన్ని నమోదు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు.

ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తిని తెలుసుకునేందుకు ప్రతి కార్యాలయంలో ఈ-పీటీఎస్ లాగిన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను డౌన్‌లోడ్ చేసి జియోట్యాగింగ్ చేయాలన్నారు. కలెక్టరేట్ నుంచి సచివాలయాల వరకు అధికారులు, ఉద్యోగులందరూ 100 శాతం ముఖ గుర్తింపు హాజరు (ఏపీ ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా చెక్-ఇన్, చెక్-అవుట్ నమోదు చేయాలని, ఈ-ఆఫీస్ ద్వారా ఫైళ్ల నిర్వహణను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని సూచించారు. ఐ-గాట్ కర్మయోగి ద్వారా నెలకు నిర్దేశించిన మూడు శిక్షణ కోర్సులను పూర్తి చేసి, సంబంధిత వివరాలను నమోదు చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ తుపాను విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవడంతో పాటు, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలులోనూ జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

తుఫాను అత్యవసర సహాయం కోసం 08514-293903కు ఫోన్ చేయండి.

నంద్యాల కలెక్టరేట్‌లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు.
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మురసు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సహాయం అందించేందుకు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటలూ పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 08514-293903 నంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత భవనాల సమీపంలో నిలబడవద్దని సూచించారు. జిల్లాలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లాలో ఖరీఫ్ - 2026 ఎల్‌నినో ప్రభావంతో పంట నష్టాల అంచనా కేంద్ర బృందం పర్యటన.

పంట నష్టాలపై సమగ్ర అంచనా చేపట్టాలి: జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఖరీఫ్ –2026 వ్యవసాయ సీజన్ ఎల్‌నినో



ప్రభావంతో నెలకొన్న కరువు పరిస్థితులను, పంటల నష్టాలను సమగ్రంగా అంచనా వేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తెలిపారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఖరీఫ్ 2026 కరువు పరిస్థితుల ప్రభావం, పంటల నష్టం, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై క్షేత్రస్థాయి వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. (రేపు) నవంబర్ 3 వ తేదీన జిల్లాలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్ 2026 సీజన్లో నెలకొన్న కరువు పరిస్థితులను, పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా పరిస్థితులను పరిశీలించేందుకు కేంద్ర బృందం రానున్నదని పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. కేంద్ర బృందం సందర్శించే ప్రాంతాలు, దెబ్బతిన్న పంటల వివరాలు, సంబంధిత గణాంకాలు, క్షేత్రస్థాయి ఆధారాలతో సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, వాస్తవ పరిస్థితులను వివరించడంతో పాటు పంట నష్టపోయిన ప్రాంతాలను ప్రత్యక్షంగా చూపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

ఎర్ర భాష ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు ఉద్యమించాలి

బనగానపల్లె, నవంబర్ 2, పల్లెవెలుగు కామ్రేడ్ ఎర్రబాష ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు ఉద్యమించాలని ప్రజాసంఘాల నాయకులు కరీం భాష పిలుపునిచ్చారు





సోమవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ ఎర్ర భాషా సంస్మరణ సభ నిర్వహించారు. ఎర్ర భాష చిత్రపటానికి సిపిఐ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శివయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కరీం భాష మాట్లాడుతూ కామ్రేడ్ ఎర్ర భాష మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన ఎర్ర భాష కమ్యూనిస్టు విప్లవ ఉద్యమాల వైపు ప్రయాణించి కార్మికులు, పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సంజీవులు, సుబ్బారెడ్డి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు పోతన్న, నాయకులు చిన్న సుబ్బయ్య,,ప్రభాకరు,,పర్ల మద్దిలేటి,, కాశీపురం రాజు,, ఎమ్మార్పీఎస్ నాయకులు మూడింటి పెద్ద మునయ్య, కత్తి ఓబులేసు, ప్రజా సంఘాల నాయకులు రామకృష్ణ,రెడ్డి పల్లె ఓబయ్య, పసుపుల నాగన్న,కృష్ణగిరి రాము, బనగానపల్లె, కోవెలకుంట్ల మండలాల ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరయిన బీసీ ఇందిరా రెడ్డి



బనగానపల్లె, నవంబర్ 2,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం కోయిలకుంట్ల మండలం గుళ్లదుర్తి గ్రామానికి చెందిన కర్నాటి జయమ్మ మరియు పరమేశ్వర రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు కోయిలకుంట్ల పట్టణంలోని శ్రీ వీరభద్ర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

వైద్య రంగంలో నర్సుల సేవలు వెలకట్టలేనివి

● కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి రోగులకు సేవలందించారు ● నర్సింగ్ సేవల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి ● మంత్రి టీజీ భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వైద్య రంగంలో నర్సుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులో నిర్వహించిన 79వ ఎచీూ× ఆంధ్రప్రదేశ్ స్టేట్ బైయెన్నియల్ కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని నర్సింగ్ రంగంలో వస్తున్న మార్పులు, నర్సుల సేవల ప్రాధాన్యతపై మాట్లాడారు.

కరోనా సమయంలో ప్రజలంతా తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ఇళ్లకే పరిమితమైనప్పటికీ, వైద్యులు, నర్సులు మాత్రం ప్రాణాలకు తెగించి



రోగులకు సేవలందించారని మంత్రి గుర్తుచేశారు. నర్సులు చూపించే ఓర్పు, సహనం, ఆప్యాయత, సేవాభావం ఎంతో గొప్పవని కొనియాడారు. కొన్ని ఆసుపత్రులకు అక్కడి నర్సులు అందించే నాణ్యమైన సేవలు, రోగుల పట్ల చూపించే ప్రత్యేక శ్రద్ధ కూడా మంచి గుర్తింపును తీసుకొస్తాయని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నర్సులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని, తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), డిజిటల్ హెల్త్ వంటి సాంకేతికతలను వైద్య సేవల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, రోగుల పట్ల మానవీయ విలువలు, ఆప్యాయత, సేవాభావం అత్యంత ముఖ్యమని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో వైద్య రంగ అభివృద్ధికి, నర్సింగ్ సేవల మెరుగుదలకు ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తోందని మంత్రి తెలిపారు. నర్సుల నైపుణ్యాభివృద్ధికి ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. కర్నూలులో జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన వైద్య, నర్సింగ్ రంగ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలకు కర్నూలు వేదిక కావడం నగరానికి గర్వకారణమని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు డి. ఉషా పన్నగవేణి, ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అండ్ మిడ్‌వైవ్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. సుశీల, రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ నర్సింగ్ డాక్టర్ పి. హిమగిరి, కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్ డాక్టర్ ఆర్. పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లు

- అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించేందుకు అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేశామని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నగరంలోని 68 వార్డుల పరిధిలో 487 పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో 2,58,035 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మొత్తం 53.77 శాతం పోలింగ్ నమోదైందన్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను అథెనా స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచామని, స్ట్రాంగ్ రూం వద్ద నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలతో పాటు రెండు అంచెల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

మంగళవారం ఉదయం 8 గంటలకు అథెనా స్కూల్ ప్రాంగణంలోని స్పోర్ట్స్ బిల్డింగ్ (ఇండోర్ స్టేడియం) లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, మేయర్ స్థానానికి మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని పేర్కొన్నారు. మేయర్ స్థానానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం 73 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద అభ్యర్థుల తరఫున ఒక్కో ఏజెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు.

అదేవిధంగా నగరంలోని 68 వార్డులకు గాను 53వ వార్డు ఏకగ్రీవం కాగా, మిగిలిన 67 వార్డులకు నిర్వహించిన ఎన్నికల్లో 299 మంది అభ్యర్థులు పోటీ పడ్డారని తెలిపారు. వీటి ఓట్ల లెక్కింపు కోసం 62 వార్డులకు ఒక్కో టేబుల్ ఏర్పాటు చేశామని, ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్న 27, 37, 45, 49, 52 వార్డులకు అదనంగా మరో టేబుల్ చొప్పున ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్పొరేటర్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపునకు మొత్తం 72 టేబుళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద సంబంధిత అభ్యర్థి, ఎన్నికల ఏజెంట్ లేదా కౌంటింగ్ ఏజెంట్లలో ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తొలుత మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను వేరు చేసి, అనంతరం ఓట్ల లెక్కింపు చేపడతారని తెలిపారు. 25 ఓట్ల చొప్పున 40 కట్టలుగా విభజించి, మొత్తం 1,000 ఓట్లను ఒక రౌండ్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. నాలుగు రౌండ్లలో తుది ఫలితాలు వెలువడే అవకాశం ఉందని, సాయంత్రానికి ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుందన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్‌తో పాటు నలుగురు సహాయక సిబ్బందిని నియమించామని, వీరితో పాటు అదనపు సిబ్బందిని కలిపి మొత్తం 1,000 మందిని ఓట్ల లెక్కింపు విధులకు నియమించినట్లు కమిషనర్ చల్లా ఓబులేసు వివరించారు.

ప్రచారంలో తులసి రెడ్డి కుటుంబం బిజీ !బిజీ!



బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 2: ఎన్నికల ప్రచారం చరమాంక దశకు చేరుకున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు తమ ప్రచారంలో వేగాన్ని పెంచారు. బండి ఆత్మకూరు మండలం నుండి తెలుగుదేశం పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డి గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం చేస్తూ బిజీగా ఉన్నారు. సోమవారం రామాపురం, సింగవరం సోమయ్య పల్లె గ్రామాలలో తులసి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులు దీవెనలతో ఎన్నికల రంగంలోకి దిగడం జరిగిందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని తనతో పాటు, ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారందరినీ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. పార్నపల్లి గ్రామంలో సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టి, ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రచారంలో మునిగితేలుతున్నారు. ప్రచారానికి వచ్చిన తులసి రెడ్డిని పార్నపల్లి యువకులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.అభ్యర్థి తులసి రెడ్డి ఎన్నికల ప్రచారానికి కుటుంబ సభ్యులు కూడా తోడయ్యారు. తులసి రెడ్డి సతీమణి తాతిరెడ్డి లక్ష్మీదేవి, వారి కుమారుడు మనిష్ రెడ్డి అన్ని గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బండి ఆత్మకూరు టూ లో ఎంపిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి లక్ష్మీదేవికి మద్దతుగా, తాతిరెడ్డి సతీమణి లక్ష్మీదేవి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు మహిళలకు కేటాయించడం జరిగిందని చెబుతున్నారు. ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ జాకీర్ ఖాన్, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు తులసి రెడ్డి కుమారుడు మనీష్ రెడ్డి గ్రామాలలో పర్యటిస్తూ



యువకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి తులసిరెడ్డికి ప్రజలు మహిళలు ఓట్లు వేసి పెద్ద మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమంలో బిజీబిజీగా ఉన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి

మహానంది, పల్లె వెలుగు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపిటిసి, జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించాలని మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఓటర్లను కోరారు. సోమవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి మద్దతు అభ్యర్థించారు. ఎంపీటీసీ ఆవుల వెంకట సుబ్బ లక్ష్మమ్మ , జడ్పిటిసి కిలారి లక్ష్మీదేవి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజారంజకంగా పరిపాలన సాగిస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఎన్డీయే కూటమికి స్థానిక సంస్థల ఎన్నికలలో సంపూర్ణ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





కౌతాళం జడ్పీటీసీ అభ్యర్థి ఉలిగయ్య విజయమే లక్ష్యం!

● నాయి బ్రాహ్మణ కుటుంబాలతో మమేకమై టీడీపీ ఇంటింటి ప్రచారం. ● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డెమాన్ గోపాల్.

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశాల మేరకు, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి సూచనలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డెమాన్ గోపాల్ తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలను కలిసి టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. కౌతాళం మండల జడ్పీటీసీ అభ్యర్థి గోతులదొడ్డి ఉలిగయ్యతో పాటు ఎంపీటీసీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వడ్డెమాన్ గోపాల్ కోరారు. కౌతాళం ఎంపీటీసీ అభ్యర్థి సులేకరి లక్ష్మతో పాటు ఇతర ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థుల విజయంతోనే గ్రామాల అభివృద్ధికి బాటలు పడతాయని నాయకులు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి అభ్యర్థుల గెలుపు దోహదపడుతుందని వివరించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శివ, రౌడూరు వీరేష్, నరసింహులు, భారత్, గోపాల్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





సమయం లేదు మిత్రమా!

ఎన్నికల రంగంలోకి ఇరు పార్టీల నేతలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 2: పార్టీ కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెంచేందుకుగాను ఇరు పార్టీల నేతలు ఎన్నికల ప్రచార కురుక్షేత్రంలోకి అడుగుపెట్టారు. గ్రామాలలో తమ పార్టీ ఆధిపత్యం పెంచుకునేందుకుగాను, నాయకులు ప్రత్యేకంగా గ్రామాలలో నుండి సారించారు. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి, కడమల కాల్వ, సింగవరం సోమయాజులపల్లె, రామాపురం గ్రామాలకు చెందిన కార్యకర్తలతో ఈర్నపాడు గ్రామంలో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం అనంతరం వైసిపి పార్టీ నుండి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దేసు వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులతో కలిసి గ్రామంలో ప్రచార రథం ద్వారా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. రాబోవు రోజుల్లో భవిష్యత్తు మనదే నంటూ, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డి కడమల కాల్వ గ్రామంలో పర్యటించారు. కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామంలో అన్ని రకాలుగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని ప్రజలకు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు ఎస్సీ,బీసీ కాలనీలలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రాబోవు రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

కూటమి ప్రభుత్వాన్ని ముందుకు నడిచేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఈర్నపాడు గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు



మండగిరి-1లో కూటమి అభ్యర్థి రవికిరణ్ ప్రచార జోరు!

ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం మండగిరి-1 ఎంపీటీసీ స్థానానికి బీజేపీ తరపున పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి వెల్లాల రవికిరణ్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుతో పాటు కూటమి నాయకులు పాల్గొని రవికిరణ్‌కు మద్దతుగా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. మండగిరి-1లో బీజేపీ అభ్యర్థి వెల్లాల రవికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామం ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కూటమి అభ్యర్థిని గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. కూటమి అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రవికిరణ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.



ఆత్మరక్షణకు కరాటే అవసరం

బనగానపల్లె, నవంబర్ 2, పల్లెవెలుగు విద్యార్థినిలు ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి .ప్రమీల పేర్కొన్నారు సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “ మహిళలకు భారతీయ చట్టాలపై అవగాహన” అనే అంశంపై బనగానపల్లె విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు బాధ్యతలు, చట్టపరమైన రక్షణ “గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. మహిళలు ,బాలికలపై రోజురోజుకు వేధింపులు, అత్యాచార సంఘటనలో పెరిగిపోతున్నాయని, ఆత్మరక్షణకు బాలికలు కరాటే, కుంపు నేర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు . బార్ అసోసియేషన్ కార్యదర్శి మల్లె తులసిశ్వరమ్మ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం గృహహింస నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం తదితర చట్టాల పై అవగాహన కలిగించారు. మహిళలు తమపై జరిగే అన్యాయాలు ధైర్యం గా ఎదుర్కోవాలన్నారు . అవసరమైనప్పుడు న్యాయ సహాయం పొందాలని సూచించారు.తమను తాము రక్షించుకోవడానికి మహిళలు పోరాట తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు . విద్యార్థినిలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చదువుతూనే మహిళల అభివృద్ధి సాధ్యమన్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా యూత్ చైర్మన్ చందు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు .





చర్మ డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి

బనగానపల్లె, నవంబర్ 2, పల్లెవెలుగు చర్మ డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తహసిల్దార్ చంద్రశేఖర్ ను కలిసి చర్మ డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా దండు వీరయ్య మాట్లాడుతూ తరతరాలుగా సంప్రదాయ కళలను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కల్పించాలని, అర్హులైన కళాకారులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.కళాకారుల జీవనోపాధికి భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం, సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పూలరాజు మాదిగ, మండల అధ్యక్షులు చౌరయ్య, ప్యాపిలి మండల అధ్యక్షులు ఆర్. నాగేశ్వరరావు, ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి మధు, అవుకు మండల అధ్యక్షులు సహదేవుడు, మండల ఉపాధ్యక్షులు నందివర్గం శివుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



జనసేన అభ్యర్థులకు మద్దతుగా శీలంశెట్టి లక్ష్మయ్య ప్రచారం

పోరుమామిళ్ల, నవంబర్ 02 (పల్లె వెలుగు):కడప జిల్లా కలసపాడు మండలం చెన్నారెడ్డిపల్లెలో మరియు పోరుమామిళ్ల మండలంలోని యరసాలలో జనసేన పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కలసపాడు జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతి మరియు ఎరసాల ఎంపిటిసి అభ్యర్థి గంధం శెట్టి చంద్రహాస్ గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్న నేపథ్యంలో వీరికి మద్దతుగా జనసేన నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా , శీలంశెట్టి లక్ష్మయ్య (కడప పార్లమెంట్ నిర్వహణ దళ్ సభ్యుడు, పోరుమామిళ్ల-1 ఎంపీటీసీ), శీలంశెట్టి లక్ష్మయ్య, (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్) కాజా రహమతుల్లా, వెంకటరామిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి, గురుప్రసాద్, రవి, హేమంత్, కంటే పెద్దయ్య, కళ్యాణ్, రమణయ్య, సుమంత్, బొల్లు వెంకటసుబ్బయ్య, గండికోట గండికోట శ్రీనివాసులతో పాటు పలువురు జనసేన నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శీలంశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతికి, మరియు ఎంపీటీసీ అభ్యర్థి గంధం శెట్టి చంద్రహాస్ కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని శీలంశెట్టి లక్ష్మయ్య ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



కూటమి అభ్యర్థులను గెలిపించండి,,,,,,

గ్రామాన్ని అభివృద్ధి చేస్తా,,,,,,

టిడిపి మాజీ వైస్ ఎంపీపీ రఘుమూర్తి స్వామి,,,,,,,

నందవరం పల్లె వెలుగు నవంబర్ 0 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం





మండలంలో కనకవీడు గ్రామానికి చెందిన కూటమి ఎంపిటిసి అభ్యర్థులు గీతాబాయ్,దానమ్మ లను గెలిపించండి అని టీడీపీ మండల సీనియర్ నాయకులు రఘుమూర్తి స్వామి కోరారు.నందవరం మండలం కనకవీడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపిటీసీ అభ్యర్థులు,టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రఘుమూర్తి స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వ హామీల అమలలో ప్రజలకు అన్యాయం జరిగిందని,సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ గా అందుతున్నాయని,ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపిస్తే ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికల్లో కూటమి ఎంపిటిసి అభ్యర్థులకు మద్దతు తెలిపి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్దయ్య గౌడ్,శివన్న,బీచుపల్లి శివ,మామిడికాయల రాజు,విజయ్,ఆటో దస్తగిరి,ఆదాము,దస్తగిరి, వెంకటరాముడు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే కూటమి లక్ష్యం,,,,,,,



నందవరం పల్లె వెలుగు నవంబర్ 02 స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని పొనకలదిన్నె గ్రామంలో టిడిపి నాయకులు పూలచింత బండేగురుస్వామి సతీమణి కూటమి జడ్పీటీసీ అభ్యర్థి అక్కమహదేవి,ఎంపిటిసి అభ్యర్థి గొల్ల రాధమ్మ,మండల కన్వీనర్ ఖాసింవలి,సీనియర్ నాయకురాలు శాంతమ్మ కలసి ఇంటింటికీ వెళ్ళి ప్రచారం నిర్వహించారు.గ్రామాలు కూటమి ప్రభుత్వ హయంలోనే అభివృద్ధి చెందుతాయని టిడిపి అభ్యర్థులకు మద్దతు తెలిపి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అధ్యక్షులు కాశీం వలి, నాయకులు శ్రీరామ్, లక్ష్మీకాంత్,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి

కర్నూలు బ్యూరో : పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా, ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ అంశం పై సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు తమకు కేటాయించిన టేబుళ్ల వివరాలు, విధులపై ముందుగానే స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి రిహార్సల్ నిర్వహించుకోవాలన్నారు. రేపు మధ్యాహ్నం 3 గంటలలోపు కౌంటింగ్ పూర్తి చేసి ఫలితాలు ప్రకటించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు.కౌంటింగ్ కేంద్రాల్లో టవర్ ఏసీలు, ఇంటర్నెట్ కనెక్షన్లు, ప్రింటర్లు, ఫర్నిచర్ తదితర ఏర్పాట్లను ముందుగానే తనిఖీ చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున అవసరమైన జాగ్రత్తలు ముందస్తుగా తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.. బ్యాలెట్ పేపర్ బాక్సులను తెరిచే సమయంలో, కౌంటింగ్ అనంతరం వాటిని తిరిగి సీల్ చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఒక్క బ్యాలెట్ పేపర్ కూడా బయట పడకుండా, అన్ని బ్యాలెట్ పేపర్లు భద్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి మీడియాకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారం అందించాలని, ఏదైనా టేబుల్ వద్ద సమస్య తలెత్తినప్పుడు సంబంధిత మున్సిపల్ కమిషనర్ లు , రిటర్నింగ్ ఆఫీసర్ లను సంప్రదించి వెంటనే పరిష్కరించుకోవాలన్నారు.

కౌంటింగ్ ప్రక్రియలో రౌండ్‌వారీ, వార్డువారీ వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, అభ్యర్థుల పేర్లతో సహా కౌంటింగ్ షీట్లను కంప్యూటర్‌లో సాఫ్ట్‌కాపీ రూపంలో తయారు చేసుకోవాలన్నారు. ప్రతి వార్డుకు సంబంధించిన పోటీ అభ్యర్థుల పేర్లను ముందుగానే టైప్ చేసి, రౌండ్‌వారీ డీటైల్డ్ కౌంటింగ్ షీట్లను సిద్ధం చేసుకుంటే కౌంటింగ్ పూర్తయిన వెంటనే వివరాలను నమోదు చేయవచ్చన్నారు. ప్రతి రౌండ్‌కు సంబంధించిన టోటల్స్‌తో పాటు క్యూములేటివ్ వివరాలను కూడా ముందుగానే సాఫ్ట్‌కాపీలో సిద్ధం చేసుకుంటే కౌంటింగ్ ప్రక్రియ వేగవంతమవుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ల్యాప్‌టాప్‌లు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, విద్యుత్ అంతరాయాలు ఏర్పడకుండా జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేసి ఉంటే ఎన్నికలంటే భయమెందుకు?

- **కూటమి ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సవాల్.**
- **నామినేషన్ల సమయంలో చట్టవ్యతిరేక చర్యలు, అడ్డంకులు ఎందుకు?**
- **ధైర్యంగా ఎన్నికల బరిలో నిలిచి ప్రజల తీర్పును కోరండి.**





పల్లె వెలుగు గోస్పాడు. గోస్పాడు మండలంలో హోరాహోరీగా వైయస్సార్సీపీ జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా, ప్రజలకు చేసిందేమీ లేకనే నేడు ఎన్నికలంటే ఆ పార్టీ నేతలకు దడ పుడుతోందని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నిప్పులు చెరిగారు. ప్రజలకు మంచి చేసి ఉంటే ఎన్నికలంటే ఎందుకు అంత భయమని, ఎక్కడికక్కడ వైయస్సార్సీపీ అభ్యర్థులను అడ్డుకోవడం, నామినేషన్ల సందర్భంగా చట్టాన్ని అపహాస్యం చేయడం సిగ్గుచేటని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ధైర్యంగా ఎన్నికల బరిలో నిలబడి ప్రజల తీర్పును కోరాలని కూటమి నేతలకు సూటిగా సవాల్ విసిరారు. సోమవారం నంద్యాల నియోజకవర్గ పరిధిలోని గోస్పాడు మండలం సాంబవరం, పసురపాడు గ్రామాలలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. వైయస్సార్సీపీ రాష్ట్ర సీఈసీ సభ్యులు పీపీ నాగిరెడ్డితో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబవరం ఎంపీటీసీ అభ్యర్థి మాలే సరళమ్మ, పసురపాడు ఎంపీటీసీ అభ్యర్థి పుల్లయ్య, జెడ్పీటీసీ అభ్యర్థి పెద్ద నరసింహులును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైయస్సార్సీపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

మోసపూరిత 'సూపర్ సిక్స్' హామీలతో ప్రజల మోసం:

ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో శిల్పా రవిరెడ్డి తీవ్ర భావోద్వేగంతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు అబద్ధపు హామీలు, 'సూపర్ సిక్స్' మాయమాటలు చెప్పి మోసం చేసిందన్నారు. నాడు ప్రజలు ఆ మోసపు మాటలను నమ్మి నట్టేట మునిగారని, నేడు ఆ ప్రభుత్వ మోసాలను ప్రజలందరూ స్పష్టంగా గ్రహించారన్నారు. "రైతులను మోసం చేశారు, మహిళలను నట్టేట ముంచారు, నిరుద్యోగ యువతను దగా చేశారు. అన్ని వర్గాల ప్రజలను నయవంచనకు గురిచేశారు" అంటూ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామాల్లో కనిపిస్తున్నదంతా వైయస్సార్సీపీ అభివృద్ధియే

కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా కనీస అభివృద్ధి జరగలేదని, నేడు గ్రామాల్లో ఏ అభివృద్ధి పని కనిపిస్తున్నా అది నాటి వైయస్సార్సీపీ ప్రభుత్వం చేసిన ఘనతేనని శిల్పా రవిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కూటమి నేతల ఆటలు సాగవని హెచ్చరించారు. ప్రజలంతా ఏకమై, ఇదే సరైన సమయంగా భావించి ఓటు రూపంలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లు

- అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించేందుకు అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేశామని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కౌంటింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం నగర శివార్లలోని అథెనా స్కూల్‌లో కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని 68 వార్డుల పరిధిలో 487 పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో 2,58,035 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మొత్తం 53.77 శాతం పోలింగ్ నమోదైందన్నారు.

ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను అథెనా స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచామని, స్ట్రాంగ్ రూం వద్ద నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలతో పాటు రెండు అంచెల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

మంగళవారం ఉదయం 8 గంటలకు అథెనా స్కూల్ ప్రాంగణంలోని స్పోర్ట్స్ బిల్డింగ్ (ఇండోర్ స్టేడియం) లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, మేయర్ స్థానానికి మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని పేర్కొన్నారు. మేయర్ స్థానానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం 73 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద అభ్యర్థుల తరఫున ఒక్కో ఏజెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే కౌంటింగ్ సిబ్బందికి రెండు దశల్లో శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నగరంలోని 68 వార్డులకు గాను 53వ వార్డు ఏకగ్రీవం కాగా, మిగిలిన 67 వార్డులకు నిర్వహించిన ఎన్నికల్లో 299 మంది అభ్యర్థులు పోటీ పడ్డారని తెలిపారు. వీటి ఓట్ల లెక్కింపు కోసం 62 వార్డులకు ఒక్కో టేబుల్ ఏర్పాటు చేశామని, ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్న 27, 37, 45, 49, 52 వార్డులకు అదనంగా మరో టేబుల్ చొప్పున ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్పొరేటర్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపునకు మొత్తం 72 టేబుళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద సంబంధిత అభ్యర్థి, ఎన్నికల ఏజెంట్ లేదా కౌంటింగ్ ఏజెంట్లలో ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తొలుత మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను వేరు చేసి, అనంతరం ఓట్ల లెక్కింపు చేపడతారని తెలిపారు. 25 ఓట్ల చొప్పున 40 కట్టలుగా విభజించి, మొత్తం 1,000 ఓట్లను ఒక రౌండ్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. నాలుగు రౌండ్లలో తుది ఫలితాలు వెలువడే అవకాశం ఉందని, సాయంత్రానికి ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుందన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్‌తో పాటు నలుగురు సహాయక సిబ్బందిని నియమించామని, వీరితో పాటు అదనపు సిబ్బందిని కలిపి మొత్తం 1,000 మందిని ఓట్ల లెక్కింపు విధులకు నియమించినట్లు కమిషనర్ చల్లా ఓబులేసు వివరించారు. కార్యక్రమంలో మేయర్ స్థాన రిటర్నింగ్ అధికారి, సెట్కూరు సిఈఓ డాక్టర్ వేణుగోపాల్, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మందలూరు గ్రామంలో పొలంబడి.

రుద్రవరం.పల్లె వెలుగు : రుద్రవరం మండలం



లోని మందలూరు గ్రామం లో వ్యవసాయ అధికారి జి సుమతి జిల్లా వనరుల కేంద్రం నంద్యాల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో పొలంబడి మొక్కజొన్న పంటలో క్షేత్ర దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం నంద్యాల వ్యవసాయ అధికారులు హేమ సుందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మందలూరు గ్రామంలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి మొక్కజొన్న పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రైతులు విత్తనం నాటినప్పటి నుంచి ఇప్పటివరకు మొక్కజొన్న పంటలో యాజమాన్య పద్ధతుల గురించి అనగా నేల లోతు దుక్కులు మేలైన విత్తనాల ఎంపిక కలుపు యాజమాన్యం సిఫారసు చేసిన మోతాదులో ఎరువులు వాడకం అంతర పంటల యాజమాన్యం, రక్షక పంటల యాజమాన్యం పురుగుల యాజమాన్యం పర్యావరణ పరిరక్షణ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబలు సాధించడానికి మేలైన యాజమాన్య పద్ధతుల గురించి గత 14 వారాలుగా రైతులకు పొలంబడి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు .అంతిమంగా రైతును శాస్త్రవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రైతులకు ఈ పొలంబడి కార్యక్రమంలో మెలకువలు సూచనలు సలహాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు ,ఫహిమ తభస్సుమ్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రమాదేవి, జయకృష్ణ, ఏపీ సి ఎన్ ఎఫ్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

జల్సాల కోసం అలవాటు పడి దొంగలించి దొరికిపోయారు.

వరుస దొంగతనాలు. ఇద్దరు నిందితుల అరెస్ట్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలనే సిబ్బందితో కలిసి ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నంద్యాల పట్టణంలోని రాణి-- చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 10 లక్షలుగా పోలీసులు వెల్లడించారు.





ఉద్దేశంతో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను నంద్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. నంద్యాల తాలూకా, రెండో పట్టణ, మూడో పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన పలు చోరీ కేసులను ఛేదించి, నిందితుల నుంచి సుమారు రూ. 10 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నారు.

జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ ఏఎస్పీ ఆర్. సుస్మిత ఐపీఎస్ ఆధ్వర్యంలో తాలూకా సీఐ ఆర్. ఈశ్వరయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పి. సురేష్ కుమార్ తమ మహారాణి థియేటర్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న జయంపు మహేశ్ (28), అబ్బిశెట్టి నాగేంద్ర (22)లను నవంబర్ 2న అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నంద్యాల తాలూకా, రెండో పట్టణ, మూడో పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన దొంగతనాలతో వీరికి సంబంధం ఉన్నట్లు గుర్తించారు.

నిందితుల నుంచి సుమారు 51 గ్రాముల బంగారు ఆభరణాలు, 1.2 కిలోల వెండి ఆభరణాలు, రూ. 54 వేల నగదుతో పాటు నేరాలకు ఉపయోగించిన ఏపీ 04 ఏఎస్ 9953 నంబరు గల పల్సర్ మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం ప్రాథమిక వివరాల ప్రకారం జల్సాలకు అలవాటుపడిన మహేశ్ డబ్బు కోసం నాగేంద్రతో కలిసి దొంగతనాలకు పాల్పడేవాడు. చోరీ చేసిన సొత్తులో కొంత మొత్తాన్ని ఖర్చులకు వినియోగించుకుని, మిగిలిన సొత్తును దాచిపెట్టినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. మహేశ్‌పై గతంలో కర్నూలు, నంద్యాల పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 34 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్, ఏఎస్పీ ఆర్. సుస్మిత ఐపీఎస్ అభినందించారు.

వన్యప్రాణులకు హాని తలపెట్టవద్దు .

రుద్రవరం. పల్లె వెలుగు : పంట పొలాలకు విద్యుత్ తీగలు అమర్చవద్దని అలాగే



వన్యప్రాణులకు హాని తలపెట్టవద్దని రుద్రవరం అటవీ శాఖ అధికారులు రైతులు గ్రామస్తులకు సూచించారు. నంద్యాల జిల్లా డిడిపిటి చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో రేంజ్ అధికారి ముర్తుజావలి ఆధ్వర్యంలో రేంజి సిబ్బంది ప్రొటెక్షన్ వాచర్లు సోమవారం మిట్టపల్లె గ్రామంలో బ్రిక్స్ - లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ అధికారులు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి విద్యుత్తును పొదుపుగా వినియోగించడం వలన కలిగే లాభాలు దుర్వినియోగం చేయడం వలన చట్టపరంగా కలిగే నష్టాలను గ్రామస్తులకు వివరించారు. మన జీవన విధానంలో ప్రతి ఒక్కరు యోగాను భాగంగా చేసుకోవాలని నీటిని వృధా చేయరాదని, విద్యుత్తును పొదుపుగా వాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించాలని, ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ ను తగ్గించి తిరిగి ఉపయోగించగలిగే క్లాత్ బ్యాగ్స్, జ్యూట్ బాగ్స్, ఈ వ్యర్థాలను తగ్గించి ప్రతి ఒక్కరూ జీవితంలో చిన్న చిన్న మార్పులను అలవాటు చేసుకోవడం వలన ప్రకృతిని మరియు వ్యక్తిగత జీవనాన్ని ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దుకోగలమని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి అన్వర్ హుస్సేన్, సెక్షన్ అధికారులు రామకృష్ణ, జేమ్స్ పాల్, మాబు ఖాన్, శ్రీనివాసులు, బీట్ అధికారులు నగేష్, నాగ హుస్సేనయ్య, సురేంద్ర గౌడ్ ప్రొదక్షన్ వాచర్లు విద్యుత్ అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉన్న వ్యక్తులను గుర్తించండి

మాజీ ఎమ్మెల్యే శిల్పా





బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 2: ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి రాబోవు ఎన్నికలలో ఓట్లు వేయాలని శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈర్ణ పాడు, సంతజూటూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం,సోమవారం రాత్రి బండి ఆత్మకూరు లోని జనార్ధన్ స్వామి ఆవరణంలో జరిగిన బహిరంగ సభలో శిల్పా పాల్గొని ప్రసంగించారు. స్థానికేతరుడైన ఓ వ్యక్తి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడన్న విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు అన్ని రకాలుగా అన్యాయం జరిగిందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటి పోయాయని, దీనివల్ల పేద ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని శిల్పా అన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు తమ పంటలకు సాగునీరు లేక చాలా ఇబ్బందులు పడిన విషయాన్ని గుర్తు చేశారు. సాగునీటి విడుదల విషయంలో రైతులు ఎమ్మెల్యేను గట్టిగా ప్రశ్నించలేని స్థితిలో ఉన్నారని అన్నారు. రైతులతో తాను పెద్ద ఎత్తున పోరాటం చేసిన కారణంగానే ఈ ప్రాంత రైతులకు సాగునీరు విడుదలైన విషయాన్ని శిల్పా గుర్తు చేశారు. పేద ప్రజలను ఆదుకుంటానని కల్లబొళ్ళు కబుర్లు చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత, వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. జెడ్పిటిసి అభ్యర్థిగా వైఎస్ఆర్ పార్టీ తరపున పోటీ చేస్తున్న దేసు వెంకట్రామిరెడ్డి తమకు కుటుంబ సభ్యుడని , ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాడని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి దేసును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బండి ఆత్మకూరు ఒకటి రెండు స్థానాల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులను పరిచయం చేయడంతో పాటు, ఎర్రగుంట్ల ఏ కోడూరు పార్నపల్లి గ్రామాలలో పోటీ చేస్తున్న ఎంపిటిసి అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు. అంతకుముందు జెడ్పిటిసి అభ్యర్థి దేసు వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో సహజ సంపద అయిన ఇసుకను టిడిపి నాయకులు అమ్ముకున్నారని, యూరియా పంపిణీ విషయంలో కూడా రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు అన్ని రకాలుగా న్యాయం జరిగిందని, ప్రస్తుతం కూటమి పాలనలో పరిపాలన భ్రష్టపడిపోయిందని విమర్శించారు. వైయస్ జగన్, చంద్రబాబు పాలనను ప్రజలు బేరీజు వేసుకొని ఎంపీటీసీ అభ్యర్థుల విజయానికి, జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని దేసు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ మహిళావిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశికళ రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి సంజీవరెడ్డి, పార్నపల్లె మాజీ సర్పంచ్ షబ్బీర్ అహ్మద్, చిన్న సుబ్బారెడ్డి, కృష్ణ మల్లారెడ్డి, బండి ఆత్మకూరు వన్ టూ అభ్యర్థులు సీమ మాధవరెడ్డి, షేక్ రుక్సానా, బాబు రెడ్డి, తో పాటు పార్నపల్లె ఏ కోడూరు, కాకనూరు, ఎర్రగుంట్ల గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రచార జోరు.. ఫ్యాన్ ప్రభంజనం ఖాయం,,,,,,,

నందవరం పల్లె వెలుగు నవంబర్ 2 జడ్పీటీసీ అభ్యర్థి బజారమ్మ, ఎంపీటీసీ అభ్యర్థులు భుగిడే ఈరన్న, లక్ష్మి ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని రాజీవ్



రెడ్డి విస్తృత స్థాయి పర్యటన నందవరం మండలం నాగలదిన్నె గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ సభ్యులు బనవాసి బసి రెడ్డి , రాష్ట్ర మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ముగితి విరుపాక్షి రెడ్డి పాల్గొని అభ్యర్థుల విజయానికి గ్రామ ప్రజల మద్దతు కోరారు. రాజీవ్ రెడ్డి ప్రసంగంలోని ముఖ్యాంశాలు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాడు--నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారని రాజీవ్ రెడ్డి గుర్తు చేశారు. రైతు భరోసా కేంద్రాలు, రైతులకు పెట్టుబడి సాయం, ఇన్‌పుట్ సబ్సిడీలు, గ్రామ వాలంటీర్ వ్యవస్థ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. "నేటి కూటమి ప్రభుత్వం నాగలదిన్నె గ్రామానికి ఏం చేసింది? ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేసింది?" అంటూ రాజీవ్ రెడ్డి ప్రశ్నించారు. అక్రమ ఇసుక, గ్రావెల్ వ్యవహారాల్లో అధికార పార్టీ నాయకులు దోపిడీకి పాల్పడుతున్నారంటూ విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నేడు అటకెక్కాయని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతూ సామాన్య ప్రజలపై భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్‌సీపీకి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నాగలదిన్నె ప్రజలారా.. ఒక్కసారి ఆలోచించండి! ప్రజల కోసం పనిచేసిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించండి. జడ్పీటీసీ అభ్యర్థి బజారమ్మ ఎంపీటీసీ అభ్యర్థులు భుగిడే ఈరన్న, లక్ష్మి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు

అభివృద్ధి చూసి పట్టం కట్టండి

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి





బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్2: కూటమిపాలనలో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులకు ఓటు వేయాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కడమలకాల్వ , ఈర్నపాడు గ్రామాల్లో చెప్పాము...చేసాము కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం దివాలా తీసింది అని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టే బాధ్యతను తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు సార్వత్రిక ఎన్నికల ఫలితాల ద్వారా అండగా నిలబడాలని కోరారు. కూటమి ప్రభుత్వం బలపరిచిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని, మండలంలో క్లీన్ స్వీప్ చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అలాగే జడ్పిటిసి అభ్యర్థిగా కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి ప్రముఖ న్యాయవాది, స్టేట్ మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. న్యాయవాదిగా తులసిరెడ్డి గత 20 ఏళ్లుగా మండల ప్రజలకు సుపరిచితుడని, పార్టీలకు అతీతంగా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు.బండిఆత్మకూరు మండలం నుండి జెడ్పిటిసిగా గెలిపించుకొని జిల్లా పరిషత్ కు పంపితే, చైర్మన్ అయ్యే అవకాశాలు కూడా పుష్కలంగా ఉన్నాయని ఆశాభవం వ్యక్తం చేశారు. తద్వారా మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాకోవచ్చన్నారు. గ్రామాల్లో నాయకులు ప్రతి ఇంటికి ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించాలని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వైసిపి కార్యకర్తలు మొగ్గు చూపాలని, అందువల్లే 151 సీట్లు కూటమి ప్రభుత్వానికి వచ్చాయని గుర్తు చేశారు. మండలంలోని ఎంపిటిసి అభ్యర్థులను గెలిపించడం ద్వారా తమపై బాధ్యత మరింత పెరిగి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామని కూడా తమ పార్టీ తీరుతో విసుగచేంది టిడిపి పార్టీ వైపు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, కంచర్ల సురేష్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు చిన్న లింగారెడ్డి ,బొల్లవర్ మహేశ్వర రెడ్డి, కూసు శ్రీనివాసులు,షేక్ బాబు, రామచంద్రుడు, జాకీర్ ఖాన్,సద్దాం హుస్సేన్, వడ్డు మధుసూదన్ రెడ్డి,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com